నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 13 జులై 2024 | పేజీలు 8

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు

◆ రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సీఎం చంద్రబాబునాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకరావడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుంనద్నారు. విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్‌లో ఆయన పారిశ్రామిక వేత్తలు, వ్యాపార ప్రముఖులు, సీఐఐ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరినట్లు మంత్రి తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మెరుగైన రాయితీలు ఇవ్వడంతోపాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిం చేందుకు ముందుంటామన్నారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం( ఈజ్ ఆఫ డూయింగ్ బిజినెస్)పై త్వరలోనే ముఖ్యమంత్రి

మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్


మధ్యాహ్న భోజన పథకం బియ్యంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

# కలెక్టర్ టీచర్ అయిన వేళ..

➲ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే అధికారులను, ఇతర శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తూ...మరోపక్క ఆకస్మికంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ చేస్తూ హడల్‌పుట్టిస్తున్నారు. శుక్రవారం నంద్యాలలో బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఎంతో పేరు కలిగిన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఒక ఉపాధ్యాయురాలిగా విద్యార్థినులను ప్రశ్నల వర్షం కురిపించింది. ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా ఉన్నత స్థాయిలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజకుమారి అన్ని ప్రాంతాల్లో కూడా మంచిపేరు సంపాదించుకున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వంలో

మిగతా 2లో


ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులను ప్రశ్నిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

## పదవ తరగతి విద్యార్థులంతా
# ఉత్తీర్ణత సాధించాలి

● ప్రభుత్వ టౌన్ మోడల్ స్కూల్‌ను పరిశీలన
● జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు,మేజర్‌న్యూస్ ప్రతినిధి:** పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణ సాధించాలని, అందుకు అనుగుణంగా కార్యచర్య ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కర్నూలు నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ హైస్కూల్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాబోధన, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథక అమలును పరిశీలించారు. వంట సరుకుల నాణ్యత, కోడిగుడ్ల పరిమాణం పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూశారు. విద్యార్థులు ఆరుబయట భోజనం చేస్తున్న విషయాన్ని గమనించారు. విద్యార్థులను కారిడార్‌లో కూర్చొబెట్టి భోజనం చేయించి ఆ తర్వాత కారిడార్ను శుభ్రం చేసుకోవాలని ఉపాధ్యాయులను

మిగతా 2లో


భోజనాన్ని రుచి చూస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష

## కుందూ అక్రమ తవ్వకాల పై
# రెవెన్యూ నిషేధం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల శివారులోని కుందూనదిలో అక్రమ తవ్వకాలను రెవెన్యూ శాఖ నిషేదించింది. కుందూ పరివాహక ప్రాంతాన్ని నంద్యాల తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కుందూ వెంట పలుచోట్ల ఇసుక, మట్టి నిల్వలను గుర్తించారు. రెవెన్యూ యంత్రాంగం గురువారం సీజ్ చేసిన భారీ ప్రోక్లయిన్‌కు స్థానచలనం కలిగింది. సమీపంలోని వెంచర్‌లో

మిగతా 2లో

● కుందూ పరివాహక ప్రాంతాలను పరిశీలించిన తహశీల్దార్
● సీజ్ చేసిన ప్రొక్లైన్ స్థాన చలనం- వెంచర్‌లో దర్శనం
● కుందూ పరివాహంలోని ఇసుక నిల్వలు సీజ్


ఇసుక నిల్వలను సీజ్ చేస్తున్న తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో
# ముందుకు సాగుతాం..

● మంత్రి పయ్యావుల కేశవ్‌ను అభినందించిన బిర్రు ప్రతాప్‌రెడ్డి


మంత్రి పయ్యావుల కేశవ్‌కు పూలబొకే అందజేస్తున్న దృశ్యం

# తొలగిన అవరోధం.. వెడల్పుకు మోక్షం


రహదారిని పరిశీలిస్తున్న దృశ్యం

# దళిత మహిళ దారుణ హత్య

● భూ తగాదాలే కారణం


హత్యకు గురైన గుండమ్మ (ఫైల్‌ఫోటో)

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఆదోని మండల పరిధిలోని నాగనాథన గ్రామంలో దళిత మహిళ గుండమ్మ దారుణ హత్యకు గురైంది. 4 సంవత్సరాల క్రితం రాఘవరెడ్డి సమీప బంధువులతో గుండమ్మ నాలుగు ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసింది. మా బంధువుల భూమిని నీవు ఏలా

మిగతా 2లో


పురుషోత్తంరెడ్డిని కట్టెలతో కొడుతున్న దృశ్యం

సూర్య



# తొలగిన అవరోధం.. వెడల్పుకు మోక్షం

**మంత్రి టి.జి. భరత్ చొరవతో బుధవారపేట మలుపు వద్ద వెడల్పుకు చర్యలు**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** నగరంలోని 209వ సర్వే నెంబర్ రహదారి పరిధిలో బుధవారపేట మెడికల్ కాలేజీ గేటు వద్ద మలుపు, దాదాపు దశాబ్ద కాలంగా ప్రమాదకరంగా మారిన సంగతి తెలిసిందే. వాహనదారులకు ట్రాఫిక్‌తో ఇబ్బంది కలగడంతో పాటు పలుమార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ విషయమై ఇటీవల నగరపాలక అధికారుల సమీక్షలో వెడల్పుకు చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి. భరత్ ఆదేశించారు. దీంతో శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ మలుపును పరిశీలించి, షాపుల యజమానులతో మాట్లాడారు. రహదారి మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగులు ఉండగా, అక్కడ 100 అడుగుల రహదారి మాత్రమే ఉన్నట్లు కమిషనర్ గుర్తించారు. మలుపు వెడల్పుకు అవసరమైన 7 షాపులను తొలగించి, వారికి తగిన ప్రత్యామ్నాయ మార్గాలు చూపి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఆర్అండ్‌బి, రెవెన్యూ, నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు సమన్వయంతో మలుపు వెడల్పుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిసిపి సంధ్యారాణి, ఏసిపి రంగస్వామి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ముందుకు సాగుతాం..

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షుడు వైవిబి. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250కోట్లు విడుదల చేస్తూ తొలి సంతకం చేయడం అభినందనీయమన్నారు. దీంతో గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో ముందుకు సాగుతాయన్నారు. గత ప్రభుత్వం బకాయి పడిన మిగతా నిధులను కూడా త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయయాద్ పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి టీజీ భరత్‌ను సన్మానిస్తున్న పారిశ్రామికవేత్తలు

చంద్రబాబునాయుడుతో చర్చించి పాలసీ తయారు చేస్తామని మంత్రి టీజీ భరత్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, సీఐఐ సభ్యులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ టీచర్ అయిన వేళ..

(మొదటి పేజీ తరువాయి)



నీటి కొళాయిలను పరిశీలిస్తున్న కలెక్టర్

నంద్యాల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజకుమారి నంద్యాలకు మంచిపేరు తెస్తున్నదని పలువురు ప్రశంసిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినులకు గుణాత్మకమైన బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతంపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ ఖచ్చితంగా యూనిఫారం ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పాఠశాలలోని తాగునీటి ట్యాప్‌లను పరిశీలిస్తూ శుద్ధజలం అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్స్‌లోని పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇతర పరికరాలను ఖచ్చితంగా తెచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎం పద్మావతిని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులు ఖచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాల గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూపై వంట ఏజెన్సీలతో వివరాలు తెలుసుకున్నారు.

# కుందూ అక్రమ తవ్వకాలపై రెవెన్యూ నిషేధం



సూర్య

12 Jul 2024 - Page 1

కుందూ పై మట్టి మాఫియా పంజా

సూర్య వార్తాకథనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రొక్లయిన్ అధికారులకు దర్శనం ఇచ్చింది. కుందూ పరివాహంలోని ఇసుక నిల్వల ను అధికారులు సీజ్ చేశారు. కుందూ వెంట మోహరించిన పలు భారీ ప్రొక్లయిన్లను అధికారులు గుర్తించారు. కుందూలో అక్రమ తవ్వకాలను జరిపితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే....జీవనది కుందూ నదిలో అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. 'కుందూపై మట్టి మాఫియా పంజా' అన్న శీర్షికన సూర్య దినపత్రిక లో వచ్చిన వార్తాకథనానికి అధికారులు స్పందించారు. తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ యుగంధర్‌రెడ్డి, మూలసాగరం వీఆర్వో జ్యోతిలు మూడు బృందాలుగా కుందూ పరివాహాన్ని పరిశీలించారు. కుందూలో గురువారం నిలిచిన భారీ ప్రొక్లయిన్ సమీపంలోని ప్రైవేటు వెంచర్‌లో అధికారులకు దర్శన మిచ్చింది. కుందూ పరివాహం వెంట పలు చోట్ల భారీ ప్రొక్లయిన్‌తో పాటు ఇసుక నిల్వలు బయటపడ్డాయి. అక్కడ ఉన్న



కుందూనది పరివాహం వెంట మోహరించిన ప్రైవేటు వ్యక్తుల ప్రొక్లయిన్లు

వారితో అధికారులు మాట్లాడారు. ఇసుక నిల్వలను సీజ్ చేస్తున్నామని, ఇక్కడి నుంచి తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కుందూలో అక్రమ తవ్వకాలను జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుందూ నదిలో నీటి ప్రవాహానికి అడ్డంగా రహదారులు ఏర్పాట్లను అధికారులు గుర్తించారు. గత మూడు రోజుల నుంచి పెద్ద సంఖ్యలో కుందూ ప్రాంతానికి వచ్చి భారీ ప్రొక్లయిన్‌తో రహదారులను ఏర్పాటు చేసినట్లు అక్కడ ఉన్న వారు అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. కుందూలో తవ్వకాలకు ఎవరికి ఏలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా అక్రమ తవ్వకాలు జరిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంపాటు కేసులు నమోదు చేయించడం జరుగుతుందని తహసిల్దార్ 'మేజర్‌న్యూస్' తెలిపారు.

# దళిత మహిళ దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు చేస్తావని రాఘవరెడ్డి గుండమ్మ వద్ద ఘర్షణకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గుండమ్మ తన అనుచరుడు పురుషోత్తంరెడ్డితో కలిసి శుక్రవారం పొలానికెళ్ళింది. విషయం తెలుసుకొన్న రాఘవరెడ్డి కొడుకు శ్రీధర్‌రెడ్డితో కలిసి పొలానికి చేరుకొని గొడవకు దిగారు. శ్రీధర్‌రెడ్డి ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా, అడ్డుకుపోయిన గుండమ్మను ఢీకొట్టి హత్య చేశాడు. దీంతోపాటు పురుషోత్తంరెడ్డిని కూడ కట్టెలు, రాళ్లతో చితకబాదారు. విషయం గ్రామ ప్రజలకు తెలియ దంతో ఘటనస్థలానికి తండోప తండాలుగా వెళ్లారు. పోలీసులకు సమాచారం రావడంతో రూరల్ సిఐ నీరంజన్‌రెడ్డి, ఎస్.ఐ శ్రీనివాసులు, పీరయ్య, తదితరులు గ్రామానికి చేరుకొని ఏలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మృతురాలిని పోస్టుమార్టం ఆదోని ఆసుపత్రికి, తీవ్రంగా గాయపడిన పురుషోత్తంరెడ్డిని చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. గుండమ్మ కొడుకు కిశోర్ ఫిర్యాదు మేరకు రాఘవరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలతోపాటు మరో నలుగురిపై హత్య, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

**నిందితులను కఠినంగా శిక్షిస్తాం :** గుండమ్మను హత్య చేసిననిందితుల



మృతురాలి గుండమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ను కఠినంగా శిక్షిస్తామని, ఏ పార్టీ వారినా వదిలిపెట్టేది లేదని,హత్య రాజకీయాలకు ఆదోని వేదిక కాకూడదని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. నిందితులను అదుపులో తీసుకొని కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ ఇంచార్జీ రమేష్ యాదవ్ తెలిపారు. దళిత సంఘాలు గుండమ్మ కుటుంబానికి అండగా ఉంటుందని, దళిత మహిళ అని చూడ కుండా హత్య చేసిన మానవమృగాలను ఎన్‌కౌంటర్ చేయాలని కెవిపిఎస్‌నాయకులు తీవ్రస్థాయిలో పేర్కొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. మెను ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని గంటలకు భోజనం అందిస్తున్నారు, భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాంగణంలో ఉన్న షెడ్స్, పరిసరాలు, వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను సరిగా నిర్వహించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం హెచ్ఎం ఛాంబర్‌లో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని బోధన చేయాలన్నారు. అనంతరం ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల సమూదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. కళాశాల లైబ్రరీ, ల్యాబ్‌ను సందర్శించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, డిప్యూటీ డీఈవో హనుమంతరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకన్న, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ముచ్చుమర్రి ఘటన.. హేయమైన చర్య

**ఘటనకు నిరసనగా మిడుతూరులో విద్యార్థుల ర్యాలీ**

**మిడుతూరు, మేజర్‌న్యూస్ :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో బాలికపై జరిగిన ఘటన హేయమైన చర్య అని, ఈ ఘటనకు నిరసనగా స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివ కిరణ్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందజేయాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## – కలెక్టర్‌ను కోరిన ఏపీ ఎన్‌జీఓలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు జీపీఎఫ్ రుణాలు, క్లెయిమ్స్, సరెండర్ సెలవులు తక్షణమే చెల్లించాలని ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి, రాష్ట్ర సహ అధ్యక్షుడు దస్తగిరిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. శుక్రవారం నూతన కలెక్టర్ రాజకుమారిని ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు జిల్లాలో ఉద్యోగుల సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. ఈసందర్భంగా వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఉద్యోగుల పై దాడులు ఆపాలని అన్నారు. పీఆర్‌సీ కమిషన్ వేసి తక్షణమే మధ్యంతర భృతి చెల్లించాలి అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరిరెడ్డి మాట్లాడూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ప్రభుత్వానికి


జిల్లా కలెక్టర్ రాజకుమారిని కలిసి పుష్పగుచ్చం అందజేస్తున్న ఏపీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, తదితరులు

సహకరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చేసిన తప్పులు పునరావృతం కాకూడదన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల తాలుకా అధ్యక్షులు మణిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హుశేన్‌రెడ్డి, నరసారెడ్డి, నాగరాజు, శేఖర్, నారాయణరెడ్డి, రమేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సంక్షేమం... అభివృద్ధిపై దృష్టి సారించాలి

## – వైసీపీ కార్యకర్తలపై దాడులు ఆపాలి


సమావేశంలో మాట్లాడుతున్న వైయస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఇకనుంచైనా వైసీపీ కార్యకర్తలపై , నాయకులపై దాడులు సంస్కృతికి చరమగీతం పాడాలని నంద్యాల వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ ప్రతినిధులు శ్రీనివాసులు, ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి, విజయశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం వైయస్సార్‌సీపీ కార్యాలయంలో సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో విధ్వంసాలు, శిలాఫలకాలు, విగ్రహాలు, కార్యకర్తలపై, నాయకులపై దాడులను చేయడం సరికాదన్నారు. గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం 151సీట్లను సాధించి ప్రభుత్వాన్ని చేపట్టిందని, ఇలా టీడీపీ మాదిరి దౌర్జన్యాలు దాడులను చేయలేదన్నారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు తాజాగా మాజీ సీఎం జగన్‌రెడ్డిపై కక్షపూరితంగా కేసులను పెట్టడాన్ని లీగల్‌సెల్ ఖండిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఏవైతే ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలను చెప్పారో వాటిని అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో లీగల్‌సెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# లోకేశ్‌ను కలిసిన రామదాసుగౌడ్

## జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని విన్నపం

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రామదాసు గౌడ్ శుక్రవారం విజయవాడలో విధ్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కలిసినట్లు తెలిపారు. ఆయన చరవాణి ద్వారా మాట్లాడుతూ అభివృద్ధిలో బాగంగా జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని


లోకేశ్‌తో రామదాసు గౌడ్

విన్నవించడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడి ఉందని ఇందులో ఆస్పరి మండలంలో హంద్రీ నివా కాలువ లేనందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాగే దేవనకొండ మండలంలో హంద్రీ నివా ఉన్నప్పటికీ గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి,బుర్యకుంట,కె వెంకటాపురంతో పాటు ఆస్పరి మండలంలో కూడ హంద్రీ నివా ద్వారా నీటిని పంపిణీ తదితర పొలాలకు పిల్ల కాలువలు లేనందున రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి హంద్రీ నివా కాలువలు నిర్మాణ పనులు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. అందుకు లోకేశ్ స్పందిస్తూ ఖచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ ఇఎంఎఫ్ పనులపై సమీక్ష

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఇఎంఎఫ్ కింద మంజూరైన


సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

పనుల పురోగతిపై శుక్రవారం జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ జడ్పీ చైర్మన్ పనుల పురోగతిపై జడ్పీ సీఈవో నాసరరెడ్డితో సమీక్షించారు. ఆగస్టు నెలలోపు ప్రారంభం కాని పనులను పూర్తి చేసి సదరు రికార్డులను చెల్లింపుల కోసం జడ్పీ కార్యాలయంలో సమర్పించారు. రూ.108.9లక్షల పనులకు గాను 30శాతం పనులు ప్రారంభం కాలేదని, వెంటనే వాటిని ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, నందికొట్కూరు, బనగానపల్లె, డోన్ సబ్‌డివిజన్‌ల ఉపకార్యనిర్వహణ ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా సన్మానం


ప్రధానోపాధ్యాయుడు జీర రమేష్‌ను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఎంఆర్‌సి సిబ్బంది

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద కన్నడ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన జీర రమేష్ దంపతులను శుక్రవారం ఎంఈఓలు సత్యానారాయణ, జగన్నాథం, ఎంఆర్‌సి సిబ్బంది, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,బంధువర్గాలు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఈబిసీకాలనిలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు, బంధువర్గాలు, కుటుంబసభ్యులు హజరైయ్యారు. జీర రమేష్ ఉపాధ్యాయ వృత్తిలో మంచి సేవలను అందించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కృషి చేశారని పలువురు వక్తులు కొనియాడారు. ఆయన ఆయూరారోగ్యాలతో శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని అన్నారు. ఈ సందర్బంగా ఆయనకు, సతీమణికి కలిసి శాల్వలను కప్పి పూలమాలలను వేసి ఘనంగా సన్మానించి విడ్కోలు పలికారు. ఈ కార్యాక్రమంలో రిటైర్డు ఎంఈఓ శివరాముడు,రిటైర్డు ఉపాధ్యయులు సిద్దబసప్ప, సిద్దప్ప, ఎర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

# డ్రిప్ పైపులను ఎత్తుకెళ్లిన దుండగులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి సమీపంలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్‌వద్ద ఉన్న అల్లాబకాష్ వ్యవసాయ తోటలో కొందరు దొంగలు డ్రిప్ పైప్‌లను ఎత్తుకెళ్లారు. దీనిపై శుక్రవారం బాధితుడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని, డ్రిప్‌పైపులను ఎత్తుకెళ్లడంతో తనకు ఎంతో నష్టం జరిగిందని బాధితుడు అల్లాబకాష్ వాపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

# ప్లాస్టిక్ సర్జరీకి ప్రత్యేక వైద్యసేవలు

## – జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్లాస్టిక్ సర్జరీకి ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ


మొక్కలు నాటుతున్న దృశ్యం

గార్డెన్‌లో, బర్న్సువార్డు వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మంజులభాయ్, సిఎన్‌ఆర్‌కె.ప్రసాద్, విజయ్ చంద్రమౌళి పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు భూముల కౌలుకు బహిరంగ వేలం పాటలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని మౌర్య హోటల్ వద్ద ఉన్న వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో శుక్రవారం వక్ఫ్‌బోర్డు భూముల కౌలుకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఆదోని మండలం చిన్నహరివాణం గ్రామ పరిధిలోని 36ఎకరాల భూముల కౌలుకు ఈ వేలం పాట జరిగింది. వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ సోహల్‌బాష సమక్షంలో వేలం పాట నిర్వహంచారు. ఈ వేలం పాటలో మొత్తం 6మంది పాల్గొన్నారు. వేలం పాటలో నిజాముద్దీన్ రూ.4.65లక్షలకు భూములను కౌలుకు దక్కించుకున్నాడు. వేలం పాట ద్వారా వచ్చిన డబ్బును బోర్డు ఖాతాలో జమ చేస్తామని ఆయన తెలిపారు.

# చదువులో ఏకాగ్రత ఉంటే ఏదైనా సాధించవచ్చు

## – మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్



అర్హత సాధించిన విద్యార్థులతో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 10వ తరగతి వరకు విద్యను అభ్యసించి ఇటీవల జరిగిన ఐఐఐటీ ప్రవేశ పరీక్షలో మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇడుపుల పాయ, నూజివీడు ఐఐఐటీలో అర్హత సాధించడం గర్వించదగ్గ విషయమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. శుక్రవారం ఐఐఐటీకి అర్హత సాధించిన వై.సుప్రజ నూజివీడు, ఇ.మోక్షిత గౌడ్ నూజివీడుకు సెలక్ట్ అయ్యారని ఎస్‌కె.నస్రా ఇడుపుల పాల ఐఐఐటీకి సెలక్ట్ అయ్యారని ఈ సందర్భంగా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను వారు అభినందించారు.

# వాసంతిని హత్యాచారం చేసిన వారిని శిక్షించాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** ముచ్చుమర్రి గ్రామంలో 5వతరగతి చదువుతున్న 9 సంవత్సరాల చిన్నారి వాసంతిని అత్యాచారం చేసి హత్యచేసిన దుర్మార్గులను శిక్షించాలని అరుణోదయ, చామంతి, కీర్తి పొదుపు సంఘాల అధ్యక్షులు తెలిపారు. శుక్రవారం మండల


ర్యాలీ నిర్వహిస్తున్న పొదుపు సంఘాలు

కేంద్రంలోని కాశనగర్ కాలనీలో వాసంతి హత్యాచారానికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసువారు ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని వారన్నారు.

# బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## – సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ


బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కిషోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీడీపీఓ ఉమా మహేశ్వరమ్మ అన్నారు. సంజామల మండలం గిద్దలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఆవశ్యకత, లింగవివక్ష, బాల్య వివాహాల నియంత్రణ, కిషోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రత వంటి వాటిపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణా రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 13 జులై 2024

# హెల్మెట్‌పై అవగాహన పెంచుకోవాలి

## – ఎంవీఐ శ్రీకాంత్



హెల్మెట్‌పై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా రవాణాశాఖా అధికారి శివారెడ్డి ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలని జిల్లా రవాణాశాఖ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ విద్యార్థినులను పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలి అనే అంశంపై అవగాహన సదస్సును కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంవీఐ శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ యువతలో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రజలకు ఒక సందేశం ఇవ్వడం కొరకు ఈసమావేశం ఏర్పాటు చేశామని రోడ్డు భద్రత మనకు తెలిసిన విషయమేనని, అయితే కొంత నిర్లక్ష్యం వల్ల ప్రాణాలను కోల్పోతుంటామన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణాలు రహదారుల లోపములు, మనం ప్రయాణించే వాహనం, మానవ తప్పిదాలు వల్ల ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయన్నారు. ప్రమాదాలలో ఎక్కువగా టూ వీలర్ ప్రమాదాలే జరగడం ప్రాణనష్టం కలగడం జరుగుతూ ఉన్నాయన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరిస్తే ప్రాణహానిని



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

తగ్గించాలనే ఉద్దేశంలో ఏపీ స్టేట్ అథారిటీ సంయుక్తంగా ప్రజలలో అవగాహన కలిగించడానికి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుంచి అయినా మీరు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం చాలా అవసరమని, టూ వీలర్‌లో ముందు కూర్చున్న వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్



హాజరైన విద్యార్థినులు

తప్పనిసరిగా ధరించాలన్నారు. సమాజానికి విద్యార్థులకు మంచి చేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు రవాణాశాఖ విభాగం మన కళాశాలలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ గమ్యాన్ని చేరుకోవడానికి కొంత ఆలస్యమైనా ఫరవాలేదు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ డ్రైవింగ్ అసలు చేయకూడదన్నారు. అనంతరం విద్యార్థినులతో హెల్మెట్ ధరించడం ప్రాధాన్యత తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## – టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గౌరు వెంకటరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలో నూతనంగా ఏర్పాటు లాంగ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, ప్రెసిడెంట్ మిన్నెల్లా, వైస్ ప్రెసిడెంట్ షరీఫ్, కార్యదర్శులు చాంద్‌బాష, షబ్బీర్, షేక్షా, షరీఫ్‌లు పాల్గొన్నారు.

# శరవేగంగా శ్రీ ధర్మపురి ధర్మశాస్త్ర పనులు



**కోడుమూరు, మేజర్న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో శ్రీధర్మపురి ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థపతి గణేషాన్ పెరుమాల్,మరియు గద్వాల రామకృష్ణ (కాంట్రాక్టర్) గురువారం జరుగుతున్న పనులను పరిశీలించారు. క్రేన్ ల సహాయంతో శరవేగంగా జరుగుతున్న పనులకు వారు పలు సూచనలందించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రాకారం,శిల్పనిర్మాణం పనులకు సంబంధించిన కొలతలను వేయించారు. ఆలయ కమిటి సభ్యలతో పనుల తీరుతెన్నులను వివరించారు. ఆలయ కమిటి సభ్యులు నలబోలు భాస్కర్ రెడ్డి,జీతూరి రవికుమార్,కాటెగారి గోపి,చిట్టిబాబు,మాదుగుండు రాఘవేంద్ర,పూలమామిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇవ్వాలి



కాలనీని పరిశీలిస్తున్న సీపీఎం బృందం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పందిపాడు గవర్నమెంట్ కాలనీలో పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 5లక్షలు ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని పందిపాడు గ్రామంలోని గవర్నమెంట్ కాలనీని సీపీం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ బృందం నాయకులు రాముడు, సాయిబాబా, సుధాకరప్ప, ప్రభాకర్‌లు మాట్లాడుతూ 2009లో అప్పటి సీపీఎం పార్టీ ఎమ్మెల్యే గఫూర్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతుల ద్వారా స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు లేని 2,500మందికి ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే 2009 తర్వాత ప్రభుత్వం మారడంతో ఇళ్ల నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వెంటనే ఇళ్లు నిర్మించుకునేందకు పేదలకు రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. అలాగే కాలనీలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహమ్మద్‌రఫి, హుసేన్‌బాష, భాస్కర్, మనోహర్, శ్రీనివాసులు, గోవిందు, రాము, విజయ్‌కుమార్, నగేష్, బాలు, రాములమ్మ పాల్గొన్నారు.

### చిన్నారి వాసంతిని అత్యాచారం చేసిన నిందితులను

# కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం మచ్చుమర్రి గ్రామంలో ఈనెల 7వ తేదీన ఆదివారం రోజు ఆడుకోవడానికి బయటకు వెళ్లిన ఐదో తరగతి చదువుతున్న తొమ్మిది సంవత్సరాల అమ్మాయి వాల్మీకి వసంత ను అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఊరి బయటకు తీసుకొని పోయి అత్యాచారం చేశారు.అనంతరం పాప తల్లిదండ్రులకు చెబుతుందనే భయంతో వసంతిని హత్య చేసి పక్కనే ఉన్న కాలువలో వేయడం అమానుషమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ముగ్గురు నిందితులను ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హోం మంత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10 లక్షల ఆర్థిక సహాయం ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకునాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా దోషులను ఎన్ కౌంటర్ చేసి వసంతి ఆత్మ శాంతించేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడవకముందే శాంతిభద్రతలు గాడి తప్పాయని,మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆషాడమాసంలో అమ్మవార్లకు సారె కార్యక్రమం



**కోడుమూరు,మేజర్న్యూస్:** ఆషాడమాసంలో దేవతామూర్తులైన అమ్మవార్లకు ప్రతి మండలకేంద్రంలోనూ సారెలను అందించే కార్యక్రమం సమరసదాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడతామని రాయలసీమ జోనల్ దర్మప్రచారక్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సరమరసదా సేవ ఫౌండేషన్ చ కర్నూలు జిల్లా మహిళా సమావేశం కోడుమూరు పట్టణంలోని శ్రీ చెన్నయ్య దాసు బ్రహ్మం గారి మఠం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాయలసీమ జోనల్ ధర్మ ప్రచారక్ ఈశ్వర్ రెడ్డి, రాయలసీమ జోనల్ ఉపాధ్యాయ కన్వీనర్ కోదండరామయ్య, జిల్లా మహిళా సమన్వయ ప్రముఖు చంద్రశేఖర్, జిల్లా ధర్మ ప్రచారక్ నాగేంద్రలు హాజరయ్యారు. ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెలలో చేయవలసిన కార్యక్రమాలు అమ్మవారికి ఆషాడం మాసం సారే ప్రతి మండలంలో ఇవ్వాలన్నారు. ఆషాడ మాసం సారె ద్వారా గ్రామదేవతలు సంతోష పడతారని గ్రామ దేవతలు శాంతిడంతో గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లి లా గ్రామదేవతలు దీవిస్తారని తెలిపారు. గోరింటాకు పూసింది కార్య క్రమం ద్వారా హాస్టల్లో బాలికలకు గోరింటాకు పండుగను జరిపించాలని అన్నారు. ఆగస్టు మాసంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ మండలాలలో మహిళలు చేయవలసినటువంటి పనులు సామూహిక హారతులు, భజనలు, సత్సంగాలు,నగర సంకీర్తనలు, గ్రామ ధార్మిక సమితిల ద్వారా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల, జిల్లా కమిటీలను వేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ధర్మప్రచారక్ నాగేంద్ర, కోడుమూరు మూడు మండలాల ధర్మ ప్రచారక్ సాయ శ్రీనివాసులు, జిల్లా మహిళా కన్వీనర్ రాధ, కోడుమూరు మండల మహిళా అధ్యక్షురాలు శైలజ, సహ కన్వీనర్ రాజేశ్వరి, హైందవశక్తి జిల్లా కన్వీనర్ సురేంద్ర, అన్నదాన దాతలు మద్దిలేటిశెట్టి గారు, కర్నూల్ జిల్లా ఎస్ ఎస్ ఎఫ్ మహిళలు, కోడుమూరు మండల ఎస్ ఎస్ ఎఫ్ మహిళలు పాల్గొన్నారు.

# కర్నూలులో సత్య షోరూం 2వ బ్రాంచ్ ప్రారంభం



ప్రారంభమైన రెండవ బ్రాంచ్



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో ప్రజా ఆదరణకు అత్యంత చేరువై మార్కెట్ రగంలో తనదైన శైలిలో దూసుకెళ్తున్న సత్య షోరూమ్ రెండవ బ్రాంచ్‌ను శుక్రవారం కర్నూలు నగరంలో ప్రారంభించారు. ఈ షోరూమ్‌ను బిల్డింగ్ ఓనర్ మకం నాగశేషు, సత్య ఏజెన్సీ ఏపీ హెడ్ సెంథిల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ హెడ్ మేనేజర్ మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు అత్యంత సులభమైన పద్ధతుల్లో సరసమైన ధరలలో ఎలక్ట్రానిక్ వస్తువులు అందించడంలో దేశం మొత్తం మీద సత్య ఏజెన్సీస్ ముందు ఉంటుందన్నారు. రూ. 30వేలు కొనుగోలు చేసిన వారికి ఒక బంగారు నాణెం, రూ. 20వేలు కొనుగోలు చేసిన ఒక కుర్చీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఆఫర్లు షోరూమ్‌లో మరెన్నో ఉన్నాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ జాన్సన్, ఏజీఎం శ్రీధర్, ఏపీ హెడ్ మేనేజర్ చింతల్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తులసి, ప్రొడక్షన్ మేనేజర్ లిఖిత, నరేష్, ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముష్టపల్లి గ్రామాన్ని
# జిల్లా వైద్యాధికారి సందర్శన

- డెంగ్యూ వ్యాధి సోకిన బాలుడు సురక్షితం
- డెంగ్యూలార్వల కోసం శోధించిన జిల్లా వైద్యాధికారి
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


ముష్టపల్లి గ్రామంలో డెంగ్యూ కేసుపై వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముష్టపల్లి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో స్పందించిన జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆగ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముష్టపల్లి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయ్యిందనే విషయాన్ని తెలుసుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట రమణ, జిల్లా మలేరియా అధికారి కామేశ్వరావు, ఎంపిడిఓలు గ్రామంలో సందర్శించి పారిశుద్ధ్యం , దోమల నివారణ లాంటి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ సోకిన బాలుడు ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని, ప్రస్తుతం బాలుడి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి విస్తరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపిడిఓను ద్వారా ఆదేశించడం జరిగింది. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అప్రమత్తం చేసి దోమల నివాసముండే ప్రాంతాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని అన్నారు. ఇంటింటికి తిరిగి డెంగ్యూ కారక దోమల లార్వాల కోసం శోధించడంతోపాటు తాగునీటి పరీక్షలు నిర్వహించామన్నారు. సబ్ యూనిట్ అధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించామన్నారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండగి పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఆహారం తీసుకొనే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని , ఎప్పటికప్పుడు తయారు చేసుకున్న వేడి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వాంతులు, విరేచనాలు, జ్వరము లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లోనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బైర్లూటి ప్రాథమిక వైద్యధికారులు పవన్‌కుమార్, గోపాల్, పంచాయతీ సెక్రేటరి, సెహెచ్ఓ కుద్దూస్, అహ్మద్ బాష, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరా, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల చావిడిలో కొలువుదీరిన
# పీర్ల దేవుళ్ళు



**హొళగుంద, మేజర్‌న్యూస్ :** ఈ నెల 17వ తేదిన జరిగే మొహర్రం పండుగ సందర్భంగా మండలంలో ప్రతి గ్రామంలో పీర్ల చావడిలో పీర్ల దేవుళ్ళు కొలువైయ్యాయి.పీర్ల దేవుళ్ళకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. మండలంలోని హొళగుంద, ఎండిహళ్లి, వందవాగలి, ఎల్లార్తి, గజ్జహళ్లి, ఇంగళదహళ్, హెబ్బటం, సుళవాయి, నెరణికి, కోగిలతోట గ్రామాలలో మొహర్రం పండుగను ఘనంగా నిర్వహిస్తారు.16న పెద్ద సరిగేత్తు,17న మొహర్రం రోజున పీర్ల దేవుళ్ళు ఊరేగుంపు కార్యాక్రమం అత్యంత వైభవంగా జరుగుతాయి.మొహర్రం పండుగు సందర్భంగా సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు నిఘా ఉంచారు.అవాంఛనీయ సంఘటనలు,అల్లర్లును సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇటివల పోలీసులు స్టేషన్‌లో ఎస్ఐ పెద్దయ్యనాయుడు సమావేశం ఏర్పాటు గ్రామాల ప్రజలకు హెచ్చరించారు.

# ప్రజలకిచ్చిన వాగ్ధానాలను టిడిపి నిలబెట్టుకోవాలి

### వైసిపి నేత సంధ్యా విక్రంకుమార్



**కోడుమూరు, మేజర్న్యూస్:** ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన అన్ని వాగ్దానాలను తెలుగుదేశం పార్టి నిలబెట్టుకోవాలని వైసిపి నాయకులు సంధ్యావిక్రం కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వైసిపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం రాకముందు ఉచితం అని ఎన్నికల హామీలను ఇచ్చి వచ్చాక మేము ఇచ్చిందే ఉచితం అన్న దోరణిలో వ్యవహరిస్థోందని ఆయన విమర్షించారు. అదికారం లోకి రాక ముందు నీకు నీకు నీకు అని ఎంత మంది ఉంటే అంతమందికి అమ్మకు వందనం అన్నారు. అదికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలలో ఏ ఒక్క పథకానికి కూడ విధానాలు ప్రకటించకుండా పంగనామాలు పెడుతోందని, ఇప్పటికే సూపర్ సిక్స్ లో ఉచిత ఇసుక, అమ్మకు వందనం,ఉచితబస్సు,ఉచిత సిలెండర్ వంటి పథకాలతో రాష్ట్ర ప్రజలను వంచనకు గురిచేస్థోందన్నారు. ముందు ముందు ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వంచనలకు బలి అయ్యే పరిస్థితులే మెండుగా కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చెసాడు అని మా నాయకుడు వైయస్ జగన్ పై నీచ రాజకీయం చెయ్యాలి అని చూస్తే కేంద్రం ఆ ఆశలపై నీల్లుజల్లిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అదికారంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం చేసిన అప్పు కంటే అప్పటి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేసిన అప్పే ఎక్కువగా ఉందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఎవరి పరిపాలన బాగుందో ప్రజలకు ముందు ముందు ఇంకా క్లారిటీ గా అర్థం అవుతుందన్నారు. వైయస్ జగన్ ను సైకో అని, శాడిస్టు అని ఎన్నెన్నో అనరాని మాటలని అబాండాలు వేసినా రాష్ట్రంలోని ప్రజలు వైసిపికి 40% ఓటింగ్ ఇచ్చారన్న విషయం అందరూ గ్రహించాలని ఆయన తెలిపారు.

# వారం రోజులుగా సచివాలయాలకు తాళాలు

- సచివాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఉన్న ఉద్యోగులు డుమ్మా కొడుతున్న వైనం
- వచ్చిన అధికారులు చెట్ల కిందే విధులు నిర్వహణ


హొలహర్వి, చింతకుంట గ్రామాలలో మూతపడిన సచిపాలయాలు

**హొలహర్వి, మేజర్‌న్యూస్:** హొలహర్వి మండలంలోని హొలహర్వి, చింతకుంట.2 సచివాలయాల్లో ఉద్యోగులు డుమ్మా కొట్టడంతో ఆఫీసులకు తాళాలు పడ్డాయి.చింతకుంట.2 సచివాలయంలో స్టాఫ్ తక్కువగా ఉన్నారని విధులకు వచ్చిన సర్వేయర్ ఫీల్డ్ మీద వెళ్లినట్లు తెలిపారు.ఇక మండల కేంద్రమైన హొలహర్వి లో సెక్రటరీ విధులకు వచ్చినా తాళాలు లేకపోవడంతో చెట్టు కిందే విధులు నిర్వహిం చారు. అసలు గతంలో మాదిరిగా సచివాలయ ఉద్యోగులు తాము విధులకు వచ్చినట్లు తంబ్ ద్వారా ఆఫీసులో ప్రజెంట్ వేసుకునే వారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఫేస్ ఐడి పెట్టడంతో చాలామంది ఉద్యోగులు కార్యాలయాల సమీపంలో ఫేస్ ఐడి వేసి తమ పనులు చక్కబెట్టుకునే వారు. నూతన ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగులు తమకు ఇష్టం వచ్చినట్లు చేస్తు న్నారు. ఎందుకంటే వారి పై అధికారులు రెగ్యులర్గా లేకపోవడం ఎన్నికల ముందు వచ్చిన అధికారులు ఏమి పట్టించుకోకుండా ఉండడంతో సచివాలయ ఉద్యోగులు తాము ఆడిందే ఆటగా వ్యవహరిస్తున్నారు. ఉన్న ఒకరిద్దరు ఉద్యోగులు అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే పై అధికారుల అనుమతి కావాలి.కానీ అటువంటివి ఏమి చేయకుండా కార్యాలయాలకు తాళాలు వేసి సెలవులపై వెళ్లిపోతున్నారు.కావున జిల్లా అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సచివాలయం తెరచి ఉంచేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.దీనిపై చింతకుంట సెక్రటరీ శివను వివరణ కోరగా స్టాఫ్ తక్కువగా ఉన్నందున ఉన్న ఒక్క సర్వేయర్ ఫీల్డ్ మీదకు వెళ్లడంతో సచివాలయం కు తాళాలు వేసుకున్నారని తెలిపారు.అలాగే హొలహర్వి సెక్రటరీ వచ్చినా సిబ్బంది తాళాలు తీసుకెళ్లడంతో చెట్టుకింద విధులు నిర్వహించినట్లు తెలిపారు.వీరిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సమయానికి రాని ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.


హొలహర్వి, చింతకుంట గ్రామాలలో మూతపడిన సచిపాలయాలు

# అంకితభావంతో విధులు నిర్వహించండి


నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులుగా అంకితభావంతో విధులు నిర్వహించాలని నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ నూతనంగా ఉద్యోగం పొందిన వారికి సూచించారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అర్హత సాధించిన ఇద్దరికీ శుక్రవారం నగరపాలక కార్యాలయం లోని నియామక పత్రాలు అందజేశారు. నగరపాలకలో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన క్రీ.శే. బి.శ్రీనివాసులు, స్థానంలో ఆయన కుమారుడు బి.అమర్నాథ్, అలాగే క్రీ.శే. బి.అయన్న కుమారుడు బి.శ్యాంబాబుకి సబార్డినేట్లుగా నియమించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, మేనేజర్ చిన్న రాముడు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

## మేయర్, కమిషనర్‌లను
# కలిసిన తపాలా శాఖ అధికారులు


కమిషనర్‌తో తపాలా శాఖ అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఏ.భార్గవ్ తేజలను నగర పాలక సంస్థ కార్యాలయంలో తపాలా శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. తపాలా శాఖకు సంబంధించి ఆధార్, పాస్ పోర్ట్ సేవలు, జీవిత బీమా, ప్రమాద బీమా పథకాలపై చర్చించారు. అనంతరం శ్రీ రామ జన్మభూమి మందిర స్మారక తపాలా స్టాంపులను, నమూనాలను మేయర్, కమిషనర్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎం. అజిజుద్దీన్, కర్నూల్ ప్రాంతీయ పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ జి.జనార్ధన్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ ఎంసి మాథన్న తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బిడ్డ వాసంతి మృతిని ఛేదించాలి

### – వాల్మీకి బోయ సేవా సంస్థ డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న కుభేరస్వామి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వాల్మీకి బిడ్డ వాసంతి మృతిపై ఉన్న అనుమానాలను ఛేధించాలని వాల్మీకి బోయ సేవా సంస్థ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు కుభేరస్వామి, అధ్యక్షుడు తలారి కృష్ణనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని వీబీఎస్ఎస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చుమర్రిలో బాలికపై జరిగిన పైశాచిక చర్యను ఖండిస్తున్నామన్నారు. ఇది సంఘటన సభ్య సమాజం సిగ్గు తలదించుకునే విధంగా ఉందన్నారు. నిందితులు ఎంతటివారైనా వదలకుండా కఠినంగా శిక్షించానలి కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో వీబీఎస్ఎస్ నాయకులు రవిశంకర్‌నాయుడు, కొల్లాయి పెద్దయ్య, బస్తిపాడు మల్లికార్జున, పందిపాడు శంకర్ పాల్గొన్నారు.



# మంత్రి బీసీని మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** వెలగపూడి సెక్రెటరీయేట్‌లో రాష్ట్ర రోడ్డు భవన శాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డిని ఆర్.అండ్.బి ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుశీల్ కుమార్ మంత్రి బీసీని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# ఆదివారం నంద్యాలలో బలిజల ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న వెదుర్ల రామచంద్రరావు, చిత్రంలో వర్ధంశెట్టి రాజారాం, డాక్టర్ రవి కృష్ణ, ఎవిఆర్ ప్రసాద్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలో,స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ,జన సేన పార్టీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ మరియు బలిజ,కాపు సామాజిక వర్గ ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సత్కారసమావేశంఏర్పాటుచేశారు. ఈసమావేశం వివరాలు తెలియజేయడానికి శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ప్రముఖ న్యాయవాది,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణ మండపం కమిటీ చైర్మన్ వర్ధంశెట్టి రాజారాం, ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బలిజ సంఘీయుల కళ్యాణమండపం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ సేవా సంస్థల మాజీ చైర్మన్ ఏ.వి. ఆర్ .ప్రసాద్ పాల్గొని సమావేశ వివరాలు తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్ లో నంద్యాల ప్రాంత బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశంలో నంద్యాల శాసనసభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్. ఎమ్. డి. ఫరూక్,పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కందుల దుర్గేష్, శాసనమండలి సభ్యులు,మాజీ మంత్రి సి.రామచంద్రయ్య, తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు పాల్గొంటున్నారని,వారికిఆత్మీయ అభినందనసత్కారంచేస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో బలిజ,కాపు సామాజిక వర్గం తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమికి మద్దతు తెలిపి,కూటమి భారీ విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 27 శాతం ఓటర్లు ఉన్న బలిజ,కాపు సామాజిక వర్గం రాష్ట్ర రాజకీయాలలో కీలకంగా వ్యవహరించి, రాజ్యాధికారంలో మొట్ట మొదటిసారిగా ప్రధాన భాగస్వామిగా వుందన్నారు. నంద్యాలలో చంద్రబాబునాయుడును గతవైసిపి ప్రభుత్వం అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేసిన ఆర్కె ఫంక్షన్ హాల్‌లోనే ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని,ఆ అరెస్టు రాష్ట్రరాజకీయాలను మలుపు తిప్పిందన్నారు. జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చంద్రబాబును కలిసి రాజమండ్రిలో కూటమి ప్రకటించడంతో ప్రభుత్వ మార్పుకు నాంది పలికారన్నారు. ప్రజలు అప్రజాస్వామిక చర్యలను సహించరని కూటమి విజయం ఋజువు చేసిందని అన్నారు. ఆదివారం జరిగే సమావేశంలో నంద్యాల ప్రాంతం బలిజ సామాజిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నర్సరీ యజమానులు నిబంధనలను తప్పని సరిగా పాటించాలి



నర్సరీలను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి రామాంజినేయులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** నర్సరీలు ఏర్పాటు చేసుకున్న యజమానులు తప్పని సరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నియమనిబంధనలను పాటించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రామాంజినేయులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. అనంతరం హెచ్ కైరవాడి గ్రామంలోని నర్సరీలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టర్, బిల్లుబుక్స్ తప్పని సరిగా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఉల్లిపంటలను పరిశీలించారు. యాజమాన్య పద్దతులకు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఉద్యన వనశాఖ అధికారిణి శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

# నేడు అల్లుగుండులో దస్తగిరయ్య స్వామి సరిగెత్తు



**వెల్దుర్తి రూరల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్లు గుండు గ్రామంలో శనివారం దస్తగిరి స్వామి సరిగెత్తు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ సరిగెత్తుకు శనివారం రాత్రి 8 గంటల సమయంలో నుండి వాడవాడల స్వామి వారు ఊరేగింపుగా తిరుగుతారన్నారు. నేడు అష్టమి కావడంతో సరిగెత్తుకు జిల్లాలోని నందమూరితోపాటు వెల్దుర్తి మండలం నుండి వచ్చి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. అల్లు గుండు గ్రామంలో ప్రతి ఇంటింటికి పూల సూస్కేలతో స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. అదేవిధంగా ఆదివారం తెల్లవారుజామున 4 గంటల వరకు అగ్నిగుండం చుట్టూ భక్తాదులు సావుసోని తొక్కుతూ భక్తిని చాటుకుంటారు. 4 గంటల తర్వాత గ్రామంలో ప్రతి గడప గడప తిరుగుతూ దస్తగిరయ్య స్వామి దర్శనమిస్తాడు. అనంతరం పీర్ల సావిడిలో కొలువుదీరి 17వ తారీకున బుధవారం ఏటికీ తీసుకెళ్తారు అంతటితో పీర్ల పండగ ముగిస్తుందని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు.

# ట్రిపుల్ ఐటికి ఎంపికైన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు







**బనగానపల్లె మేజర్, న్యూస్:** బనగానపల్లె రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సి.హెచ్ రామ లక్ష్మి తెలిపారు. గురువారం రంనాడు ఆర్జీయుకేటి ప్రకటించిన ఫలితాల్లో మోడల్ స్కూల్ నందు పదవ తరగతి పూర్తి చేసిన ఐదుగురు విద్యార్థులు వై. మహేష్ బాబు, కె. హరిణి న్యూజు వీడు క్యాంపస్‌కు ఎంపిక కాగా రిషిగణేష్, ఎన్. భాను ప్రకాష్ , ఆర్. లక్ష్మీ ప్రసన్నలు ఆర్.కె వ్యాలి (ఇడుపులపాయ)కు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ రామలక్ష్మి, అధ్యాపక బృందం అభినందించారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల రాంకో సిమెంట్స్ ప్లాంట్ హెడ్ రెడ్డినాగ రాజు, అడ్మిన్ ప్రెసిడెంట్ రామరాజు, ఎ.జి.ఎం శోభన్ బాబులు శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. రాజ్ కుమారి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మొక్కను అందజేస్తున్న రామ్‌కో సిమెంట్ ప్రతినిధులు

# రేవనూరు దర్గాలో బి.సి. రాజారెడ్డి ప్రత్యేక ఫాతేహాలు

**సంజామల టిడిపి నాయకుడు అల్లీ హుస్సేన్ మొక్కుబడి**
**కార్యక్రమానికి హాజరైన బి.సి. రాజారెడ్డి**
**కోవెలకుంట్ల నుండి రేవనూరుకు పాదయాత్ర చేసిన అల్లి హుస్సేని**
**కోవెలకుంట్లలో అల్లీ హుస్సేన్ పాదయాత్రను ప్రారంభించిన బి.సి. రామనాథరెడ్డి**





**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలం రేవనూరు దర్గాలో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. బి.సి.జనార్దన్‌రెడ్డి బనగానపల్లె ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించడంతోపాటు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా సంజామల టిడిపి నాయకుడు అల్లి హుస్సేన్ రేవనూరు దర్గాలో మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అల్లీ హుస్సేన్ కోవెలకుంట్ల నుండి రేవనూరు వరకు పాదయాత్ర చేపట్టారు. ముందుగా పాదయాత్రను కోయిలకుంట్లలో బిసి రామనాథరెడ్డి ప్రారంభించారు. అలాగే రేవనూరులో బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రకు ముగింపు పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ శుభ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

**మంత్రి బీసిని కలిసిన డోన్ ఐటిడిపి నాయకులు**



మంత్రి బీసిని కలిసిన డోన్ ఐటిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డిని డోన్ ఐటిడిపి నాయకులు కోరారు. శుక్రవారం విజయవాడలో డోన్ ఐటిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఐటిడిపి నాయకులు బిఎడ్ భాషా, తేజనాయుడు, హుస్సేన్, పవన్, సాయి, జాషువాలు పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి మోడల్ స్కూల్ కి క్రీడా వస్తువులను బహుకరించిన ఎస్. గంగాధర్ నాయుడు

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** క్రిష్ణగిరి మండలం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులకు ఉపయోగపడే క్రీడా వస్తువులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. నిర్మల కుమారికి మరియు ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణానికి చెందిన ఎస్. గంగాధర్ నాయుడు పుత్రుడు దత్త సాయి జ్ఞాపకార్థంతో క్రీడా వస్తువులను విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంచి వారి ఉన్నత స్థాయికి చేరుకునేటట్లు ముందుకు రావడం వల్ల ఇలాంటి వారికి ధన్యవాదాలు అని ప్రిన్సిపాల్ ఎన్. నిర్మలాకుమారి తెలిపారు. ముఖ్యంగా పాఠశాల నందు అత్యధికంగా బాల బాలికలు విద్యను అభ్యసిస్తున్న పాఠశాలగా పేరుపొందింది. ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటిపై బెంగతో చదువులపై సరిగా శ్రద్ధ పెట్ట లేకపోతే వారు చదువుల్లో వెనుక పడతారని ఉద్దేశంతో మానసిక ఉల్లాసం కోసం, శారీరక ఆరోగ్యం కోసం ఆటలాడడం మంచిదని, పిల్లల శారీరక, మానసిక ఉల్లాసం ఆరోగ్యం పెంచే క్రీడలు చాలా ముఖ్యమైనవని ప్రిన్సిపాల్ ఎన్ నిర్మల కుమారి, ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ తెలిపారు.



# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




విద్యార్థినీలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**ప్యాపిలి,మేజర్‌న్యూస్:** విద్యార్థినీలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో అవసరమని ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కెజీబివి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలోని 242 మంది విద్యార్థినీలకు స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించి, ముగ్గురు విద్యార్థినీలను డోన్ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఆరోగ్య విద్యాబోధకుడు రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన అతిసారా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, క్షయ, కుష్టు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వంటశాలను సిహెచ్ఓ విజయకుమారితో కలిసి పరిశీలించి, విద్యార్థినీలకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని వంట మనుషులకు సూచనలిచ్చారు. ఇంచార్జ్ హెచ్ఎం జయలక్ష్మి, ఎంఎల్ఎచ్‌పి మల్లేశ్వరీ, ఏఎన్ఎం రమాదేవి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా



చైర్మెన్ ఎస్.వెంకట రామి రెడ్డి




ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధి లోనిఅయ్యలూరి మెట్ట వద్ద సమీపం లో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల కు స్వయం ప్రతిపత్తి హెూదా లభించిందని కళాశాల చైర్మెన్ ఎస్.వెంకట రామి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఈ విద్యా సంవత్సరం నుంచి కళాశాల కు అటానమస్ హెూదా ను ప్రకటించిందని తెలిపారు. న్యాక్ గుర్తింపు, నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు పరిగణనలోకి తీసుకున్న యు జిసి అధికారులు అటానమస్ కళాశాల గా ప్రకటించినట్లు తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



కలెక్టర్ కు బొకేను అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్‌గా నూతనంగా భాద్యతలు చేపట్టిన రాజకుమారిని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ సమస్యలను కలెక్టర్ తెసుకెళ్ళి సమస్యలు పరిస్కరించాలన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ వైద్యశాలలో శుక్రవారం దురుగడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ దంపతులు, వీరి కుమారుడు శేఖరాచారి లు రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దురుగడ్డ రవీంద్ర ఆచారి ఆళ్లగడ్డలో ప్ర ప్రధమంగా శిల్ప శాలను ఏర్పాటు చేసిన కీర్తిశేషులు మా తండ్రి మహా శిల్పి దురుగడ్డ బాలవీరాచారి 38 వర్ధంతి సందర్భంగా లైన్స్ క్లబ్ డాక్టర్ సి గంగన్న వారి బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేశామన్నారు.

### బాలిక పై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** నందికొట్కూర్ తాలుకా ముచ్చుమర్రి గ్రామంలో 9ఏళ్ల బాలికను అతికిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, డప్పుకళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయనమాట్లాడుతూ ప్రభుత్వాలు తీసుకువచ్చిన దిశ, నిర్భయ చట్టాలు ఏమయ వ్యాని ఆయన ప్రశ్నించారు. రోజురోజుకు మహిళలు, చిన్నారులపై దాడులు పెరిగి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తి గా విఫలమైందన్నారు. హత్య కు గురైన బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా. ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. **ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి:** ఆదోని మండలం నాగనాథనహల్లి గ్రామంలో దళిత మహిళ అయిన బసివిని గుండమ్మ ను పొలం విషయంలో అగ్రకుల స్థులు ట్రాక్టర్తో తొక్కించి హత్య చేయడం దారుణం అని కేవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ అన్నారు. అడ్డు కోబోయిన వ్యక్తి పై కూడా దాడికి పాల్పడటం దారుణం అన్నారు దాడికి పాల్పడిన అగ్రవర్ణాలకు చెందిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



ఎమ్మెల్యే బీవీకి సమస్యను వివరిస్తున్న సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేస్తూ ఉద్యోగాలు కోల్పోయిన వారికి తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యూపీహెచ్ సి సిబ్బంది విజయమ్మ, రాధిక, దాదాభి, సత్యమ్మలు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డిని కోరారు. ఈమెకు శుక్రవారం ఎమ్మెల్యే బీవీని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూపీహెచ్ సిలో 1579 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్ఎంలు, హౌస్ కీపింగ్ ఉద్యోగాలు పనిచేయడం జరిగిందన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించడం జరిగిందన్నారు. అయితే టిడిపి ప్రభుత్వంలో నియమించారనే మమ్మల్ని 2012లో తొలగించారని ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధి లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా స్థితిని పరిశీలించి మాకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బీవీ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణతో కందిలో అధిక దిగుబడులు సాధ్యం

- బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు
- మూడేళ్ల పాటు గోనెగండ్లను దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం
- రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ



రైతులకు కంది విత్తనాలను ఉచితంగా అందజేస్తున్న బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** సమగ్ర సస్యరక్షణ చర్యలతో కంది పంటలో అధికదిగుబడులు సాధించవచ్చునని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్. అశోక్, నిరంజన్, ఏడీఏ మహమ్మద్ బాద్రీ రైతులకు సూచించారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గోనెగండ్ల గ్రామంను ఆదర్శగ్రామం అపరాలు అనే ప్రోగ్రాం కింద దత్తత తీసుకుంది. దీంతో గోనెగండ్ల లోని రైతులకు ఉచితంగా 4కేజి కంది విత్తనాలను బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కందిపంటను ఈనెల చివరివరకు సాగుచేసుకోవచ్చునని వర్షాధార పరిస్థితులలో బెట్టను తట్టుకోవచ్చునని తెలిపారు. ఎకరం కు 4కేజీల విత్తనాలు సరిపోతాయని విత్తే వరసల వ విద్య దూరం 90 సీఎంలు ఉండాలని వరసలోమొక్కల మధ్యదూరం 20సీఎం నుంచి 30 సీఎం వరకు ఉండాలని సూచించారు. ఎకరంకు 8కేజిల నత్రజని,20 కేజీల బాస్వరం వేసుకోవాలన్నారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. ఏవో హేమలత, టీడీపీ నాయకులు నజీరాసాహెబ్, తిరుపతయ్యనాయుడు. బేతాబదేసా,రమేష్నాయుడు, చిన్ననేలటూరు నాగన్న, ఏఈ శ్రీహరి, వీఏఏ మహేంద్ర, రైతులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలకు పరిమితం కాము..ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** వైసీపి ప్రభుత్వం మాదిరి శిలాఫలకాలకు పరిమితం కామని,అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.మండలం లోని మల్లెవేముల నుండి కలుగోట్లపల్లె కు వెళ్లే మెటల్ రోడ్డు పనులకు భూమి పూజ చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.కోటి రూపాయల ఉపాధి హామీ నిధులతో మల్లెవేముల నుండి కలుగోట్లపల్లె వరకు 3.5 కిలో మీటర్ల మెటల్ రోడ్డు పనులను చేపట్టామన్నారు.రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతిరాజ్ డిఈ నరసింహులను ఆదేశించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఈదుల సరోజమ్మ,టిడిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి,శంకర్‌రెడ్డి,జమాల్‌రెడ్డి,టిఎన్ఎల్ పుల్లయ్య,ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి,ఏఈ కొండారెడ్డి,టిడిపి నాయకులు టిఎన్ఓబయ్య,శాస్త్రి, శేఖర్‌రెడ్డి,రాజారెడ్డి,ప్రమోద్, జగన్ మోహన్ రెడ్డి, గురు శేఖర్ రెడ్డి,ఓబన్న నందివాహన రెడ్డి,రామసుబ్బారెడ్డి, శివరామిరెడ్డి,లక్ష్మి ఓబులేసు,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే తరగతి గదిలో 92 మంది విద్యార్థులు

**92 మంది విద్యార్థులకు గాను ఒకేఓక టీచర్..**
**గదిలో ఇలా అయితే విద్యా బోధన చేసేదెలా**
**ఊపిరి పీల్చుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో స్థానిక మైయిన్ ప్రాథమిక పాఠశాల నందు ఒకటవ తరగతి నుండి రెండవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మొత్తం 92మంది విద్యార్థులను ఒకే తరగతి గదిలో కుక్కిడం వల్ల కొంత మంది విద్యార్థులు తమ శ్వాస తీసుకోవడం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు తెలిపారు. అంతేకాకుండా పిల్లల ఒకరిపై మరొకరు కూర్చోంటు న్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అయితే 92మంది విద్యార్థులుకు గాను గతంలో ముగ్గురు ఉపాధ్యాయులువిద్య బోధన చేసేవారని తెలిపారు. ప్రస్తుతంముగ్గురు ఉపాధ్యాయులలో ఒకరు మెటనర్ సెలవుపై వెళ్ళడంమరోక ఉపాధ్యాయురాలు ప్రమోషన్ పైవెళ్ళినట్లు చెప్పారు.మరోక టీచరు మాత్రం 92మంది విద్యార్థులకు విద్యాభోధనచేయడం వల్ల ఉపాధ్యాయురాలకు కష్టతర మౌతుందని అమె అన్నారు.దీనివల్ల విద్యార్థులు తీవ్రంగాకోల్పో వలసి వస్తుందని అటు విద్యార్థులు తల్లితండ్రులు ఇటు విధ్యార్థులులు ఆవేదన వ్యక్తం పరస్తున్నారు.అలాగే మద్యాహ్నం భోజనం పథకం విషయంలో తమ పాఠశాలకు రావాల్సిన బడిబియ్యం జూన్ నెల 2023వ సంవత్సరం నెలలో ఎండియు ద్వారా 10సంచులు బియ్యం ప్యాకెట్ రావాల్సి ఉండగా ఇంతవరకు ఎండియు ఆపరేటర్ ఇవ్వడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలమ్మ శుక్రవారం విలేకరులకు తెలిపారు. అలాగే నేను ప్రతి సారి ఎండియు ఆపరేటర్ ను బడిబియ్యం ఇవ్వాలని గట్టిగా అడిగితే అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా తమకు మాత్రం బడి బియ్యం ఇవ్వలేక పోతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతినెలానెల బడిబియ్యాన్ని పెద్దకడుబూరు గ్రామానికి వెళ్లి ఆటోలు ద్వారా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఇక నుంచి అయిన తమ పాఠశాలకు సక్రమంగా బడిబియ్యం అందేటట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆమె కోరుతున్నారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు అందని బియ్యం

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులతో**
**తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లకుంట గ్రామంలో తెల్లరేషన్ కార్డు వినియోగదారులకు ఇటీవల సంబంధిత డిలర్లు బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదంటూ శుక్రవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి జాఫర్ పటేలె,మండల సహాయ కార్యదర్శి చంద్ర,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయలు ధర్నా ఉద్దేశించి వారు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామంలో సుమారు 75 మంది తెల్ల రేషన్ కార్డుదారులకు డీలర్లు బియ్యం పంపిణీ చేయడం లేదని వారు ఆరోపించారు.అలాగే డీలర్లు గతంలో తమకు అతి తక్కవగా రేషన్ కోట ఇవ్వడం వలన బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయలేకపోతున్నామని సంబంధిత డీలర్లు కార్డు వినియోగదారులతో అంటున్నారని వారు తెలిపారు.అదే విధంగా గత ప్రభుత్వంలో కొందరు డీలర్లు,ఎండియు ఆపరేటర్లు,రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కార్డు వినియోగదారులు పొట్ట కొట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి 75 మంది తెల్ల రేషన్ కార్డుదారులకు రావలసిన బియ్యం పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కార్డుదారులతో పెద్ద ఎత్తున తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దార్ సురేష్ బాబుకు అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కార్డు వినియోగదారులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య

శనివారం | 13 జులై 2024

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై నివేదిక ఇవ్వండి

### – జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జిల్లాలోని అన్ని సంక్షేమ శాఖల హాస్టళ్లలో అవసరమైన మరమ్మతులు, అదనపు గదులు, టాయిలెట్స్‌పై అంచనాలు రూపొందించి వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మినీ కాన్పరెనస్ హాల్‌లో సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, ఐసీడీఎస్ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ప్రధానంగా కలెక్టర్ వసతి గృహాల నిర్వహణపై లోతుగా సమీక్షించారు. సమీక్షలో భాగంగా అధికారులు హాస్టళ్లలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను త్వరిగతిన పరిష్కరిస్తామన్నారు. 10వతరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా విద్యాబోధన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు రంగలక్ష్మిదేవి, వెంకటలక్ష్మి, సునిల్‌ఖన్నా, జాకీర్, సబిహాపర్వీన్ పాల్గొన్నారు.

### చిరుత బందీపై అనుమతులు వచ్చే వరకు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మహానందిలో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జేసీ



గిరిజన గూడెంలో సందర్శిస్తున్న దృశ్యాలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది గ్రామ సమీపంలో సంచరిస్తున్న చిరుత పులిని బందించేందుకు అనుమతులు వచ్చేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రమారం ఆయన మహానంది తహశీల్దార్ కార్యాలయంలో అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టైగర్ ఫారెస్టు డిప్యూటి డైరెక్టర్ అనురాగ్ మీనన్, ఆర్డీ మల్లికార్జున రెడ్డి, సీఐ శివకుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం నిర్వహించిన జేసీ క్షేత్రస్థాయి పరిశీలనలు చేశారు. ఈశ్వర్ నగర్, దేవస్థానం కాలని, మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు తగు సూచనలు, సలహాలు జారి చేశారు. చిరుతను బంధించేందుకు అధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉందని అనుమతి వచ్చేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అడవిలోకి ఎవరూ వెళ్లరాదని బహిర్భూమికి కూడా వెళ్లకూడదని తెలిపారు. మహానంది దేవస్థానం పరిదిలో ఉన్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. 24 గంటలు అధికారుల బృందాలు ఎప్పటికపుడు పరిశీలిస్తుంటాయన్నారు. ప్రజలు సమాచారం అందించేందుకు ప్రజలను అప్రమత్తంగా ఉంచేందుకు ఫెక్సీలు ఏర్పాటు చేసి అందులో ఫోన్ నెంబర్లు పొందుపరచడం జరుగుతుందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని మండల అధికారులను ఆదేశించారు. చిరుత ప్రభావం తగ్గేవరకు జీవనోపాధి కొరకు కూడా ఎవరూ అడవిలోకి వెళ్లరాదన్నారు. చిరుతపులిని పట్టుకోకపోతే ప్రజా సంఘాలు ధర్నాలు చేయాల్సి వస్తుందని నాయకుడు లక్ష్మణ్ పేర్కొన్నారు. అధికారులు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వీరివెంట మండల తహశీల్దార్ రామచంద్రుడు, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, ఎండీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు, వీఆర్‌ఓ శివకుమార్, కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, ఎస్‌ఐ నాగేంద్రపసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి

# శాకంబరీదేవి ఉత్సవాలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని నిమిషాంబదేవి ఆలయంలో నేటి నుంచి శాకంబరీదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్‌వర్మ శుక్రవారం తెలిపారు. ప్రజలకు రోగాలు రాకుండా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. అమ్మవారిని కూరగాయలతో ప్రత్యేకంగా అలకరించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు.



# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

### – జిల్లా జడ్జి శ్రీనివాసరావు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేని ప్రయాణం చేయడం ప్రమాదకరమని కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవ సదన్ నుంచి రాజ్‌విహార్ వరకు బైక్ ర్యాలీ నిర్వమించారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ ఆదేశాల ప్రకారం వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్‌వీలర్ వాహనదారులు తప్పక సీట్ బెల్టు ధరించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, చిన్నపాటి నిర్లక్ష్యంతో వాటిని పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సంబంధిత పోలీసు శాఖ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించిన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుయాదవ్‌ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల వ్యవధిలోనే మెగా డిఎస్సి, ఉచిత ఇసుక తదితర హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు.

# సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



సమీక్షా సమావేశ దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** అమరావతి సచివాలయంలో ఆర్.అండ్.బి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి నిధుల అవసరం ప్రస్తుతం ఉన్న సమస్యలపై సి.ఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో 4150 కిలోమీటర్లు రోడ్లు గుంతలు ఉన్నాయని తక్షణమే మరమ్మత్తులు వేయాల్సిన రోడ్లు మరో 2936 కిలోమీటర్లు ఉన్నాయని తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7087 కిలోమీటర్ల పరిధిలో త క్షణ పనులు చేయాలని వీటి కోసం 300కోట్ల నిధులు అవసరం అవుతాయని తెలిపారు. వాటన్నింటిని వెంటనే పనులు పూర్తి చేయాలని సి.ఎం ఆదేశించారు. నిర్మాణంలో రోడ్ల మరమ్మత్తుల్లో కొత్త సాంకేతికతను వినియోగించే విషయంపై తిరుపతి ఐ.ఐ.టి, ఎస్.ఆర్.ఎం యూనివర్శిటీలకు చెందిన ప్రొఫెసర్లు , ప్రభుత్వ అధికారులు నిర్మాణరంగ నిపుణులతో చర్చించారు.

# పొలం కౌలుకు ఇస్తే.. ఆక్రమణ...

- .. న్యాయసాన్థాన్ని ఆశ్రయించిన బాధితురాలు
- .. కేసు వాపసు తీసుకోవాలని బెదిరింపులు
- .. పోలీసులకు ఫిర్యాదు
- .. కాపాడాలని అభ్యర్థన



**నందవరం, (ఎమ్మిగనూరు ప్రతినిధి), మేజర్ న్యూస్ :** పెద్దలు సంపాదించిన పొలం ఓ ఒంటరి మహిళగా సాగు చెయ్యలేక కౌలుకు ఇస్తే దాన్ని రెవిన్యూ రికార్డులు తారుమారు చేయించి ఆక్రమణ చేసిన విషయం లో న్యాయస్థానం వెల్లి న్యాయం కోరడం జరిగిన నేపథ్యంలో అక్రమార్కులు కేసు వాపాసు తీసుకోవాలని బెదిరిస్తున్నారు అంటూ పోలీస్ లను ఆశ్రయించింది.. వివరాల్లోకి పోతే నందవరం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న కసిరెడ్డి నరసమ్మ, 75 సంవత్సరాల వృద్దురాలకు నందవరం గ్రామ పరిదిలో సర్వేనెంబర్ 112%ూ% లో విస్తీర్ణం 4.12 ఎకరములు, సర్వేనెంబర్ 113Aలో విస్తీర్ణం 1.99 ఎకరములు మొత్తం విస్తీర్ణం 6. 12 ఎకరాముల వ్యవసాయ భూమి ఉన్నధన్నారు. సదరు పొలమును నా భర్తకు నాన్నమ్మ అయిన కసిరెడ్డి మల్లమ్మ నందవరం గ్రామానికి చెందిన కుర్ణి వెంకప్ప కుమారుడైన గార్లదిన్నె మాదప్ప నుండి కొనుగోలు చేసి 1949వ సంవత్సరం మే నెల 14వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకొన్నట్లు వెల్లడించారు., దాని డాక్యుమెంట్ నెంబర్ 753/1949. అప్పటి నుండి సదరు భూమిని మల్లమ్మ వారసులమైన మేము సాగు చేస్తూ అనుభవములో ఉన్నాము. అయితే మేము సుమారు 30 సంవత్సరాల క్రితము సదరు పొలాన్ని మాచాపురం గ్రామానికి చెందిన క్రైస్తవ కోటప్ప కుమారులైన మోషన్న, రత్నం అను వారికి కౌలుకు ఇవ్వగా వారు ప్రతి సంవత్సరం మాకు కౌలు డబ్బులు చెల్లించేవారు. అయితే గత కొన్ని సంవత్సరాల క్రితము మా పొలాలను కౌలుకు చేస్తున్న మోషన్న, రత్నం లు మరణించారు.. వారి మరణాంతరం మోషన్న కుమారుడు అయిన సాగర్ విజయ రాజు కౌలుకు చేసేవారు . అయితే గత కొన్ని సంవత్సరాల నుండి సాగర్ విజయ రాజు మాకు కౌలుకు సంబందించిన డబ్బులు చెల్లించకుండా ఉన్నందున మేము అతడితో మా పొలం మాకు ఇవ్వండి మేమే సాగు చేసుకుంటామని తెలిపామన్నారు. ఆరోజు అసలు విషయం బయటకు వచ్చిందని అతడు ఈ పొలం మాది మా పేరిటనే పొలాలు ఉన్నాయని చెప్పగా అప్పుడు మాకు వారిపై అనుమానం వచ్చి రెవిన్యూ రికార్డులను పరిశీలించగా ఆర్ ఓ ఆర్, అడంగల్ (ఫసలి నెంబర్ 1402)లో మోషన్న, రత్నం ల పేర్లను చేర్చి ఉన్నారని, ఆ రికార్డుల ఆధారంగా (1) మోషన్న తన కుమారుడైన సాగర్ విజయ రాజుకు 15-02-2021 న డాక్యుమెంట్ నెంబర్ 1914/2021 సర్వేనెంబర్ 112%ూ% లో 2.04 ఎకరములు, 113Aలో 0.98 ఎకరములు మొత్తం పైకి 3.02 సెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.. మిగిలిన సదరు ఆస్తిలో 112Aలో 2.03 సెంట్లు విస్తీర్ణం, 113Aలో 0.98 సెంట్లు విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 3.01 భూమిని రత్నం కుమారుడు ఎస్ సుధీర్ కుమార్ (విదేశాల్లో నివసిస్తున్నాడు) పేరును వారసత్వపు భూమిగా అడంగల్ లో చేర్చుకున్నట్లు తెలిందని తెలిపారు. మోసపోయ్యం అని . మాకు తెలిసిన వెంటనే నేను నా కుమారుడు ఎమ్మిగనూరు సివిల్ జడ్జి కోర్టు నందు సివిల్ కేసు ఫైల్ చేశాం అని వెల్లడించారు. ఓ.ఎస్ నెంబర్ %ఉా% నెంబర్249/2022 ఈ కేసులో ఇంజక్షన్ ఆర్డర్ కూడా వచ్చింది.. I.A నెంబర్ 557/2022. ఈ సివిల్ కేస్ పెండింగ్ లో ఉండగా సాగర్ విజయ రాజు, తన తమ్ముడు జయ ప్రభు ఇద్దరూ మమ్ములను మీరు సివిల్ కేసు వేసి నందులకు %=ఉ=%, అడంగల్ రాకుండా రెవెన్యూ కార్యాలయంలో రెడ్ మార్క్ పెట్టించారు, నీ కథ ముందు ఉంది, నీవు బయట ఎలా తిరుగుతావో చూస్తాం అని, సివిల్ కేసు విత్ డ్రా చేసుకోకపోతే నీ అంతు చూస్తామని ఇద్దరూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నన్ను నాతోపాటు నా కుమారున్ని బెదిరిస్తున్నారని పిర్యాదులో వాపోయింది.కావున నా భూమిని తప్పుడుగా రెవిన్యూ రికార్డులలో ఎక్కించి రిజిస్ట్రేషన్ చేయించుకుని మాకు మోసం చేయడమే కాకుండా మమ్ములను బెదిరిస్తున్న సాగర్ విజయ రాజు, సుధీర్ కుమార్, జయ ప్రభు లపైన వారికి సహకరించిన వారిని గుర్తించి పై వ్యక్తులపై కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయవలసినది గా ఆమె నందవరం పోలీస్ లను ఆశ్రయించింది..